13

# ప్రవక్తచే ఆవరింపబడిన రాజు

## ఇశ్రాయేలు రాజైన యెహోరాము

## (2 రాజులు 1:17; 3:1-3; 9:14, 15)

అహజ్యా మరణము తరువాత, అహాబు యెజెబెలు కుమారుడైన యెహోరాము[1] ఇశ్రాయేలు రాజయ్యాడు. అతడు సింహాసనాన్ని అధిరోహించే కథ ఇలా చెబుతుంది. "... యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి [అహజ్యాకు] మారుగా రాజాయెను" (2 రాజులు 1:17; కూడ చూడుము 3:1).[2]

యెహోరాము మరణము 2 రాజులు 9:24లో వివరించబడింది. అతడు రాజయిన దగ్గర నుండి రాజకీయ హత్య కావింపబడుటకు మధ్యలో ఎనిమిది అధ్యాయాల కంటె ఎక్కువ దాఖలు చేయబడిన సమాచారములో కేవలము 12 వచనములలో మాత్రమే (8:16-27) యూదా రాజులను గూర్చి చర్చించటం జరిగినది; మిగతా భాగమంతా, యెహోరాము క్రింద నున్న ఇశ్రాయేలును గూర్చి మాత్రమే వ్రాయబడినది. మరో విధంగా, సుమారు 230 వచనములలో 12 వచనములలో మాత్రమే యూదా రాజులను గూర్చి ఉంటే, మిగతా 218 వచనములలో యరొబాము రాజుగా ఉన్న ఇశ్రాయేలు రాజ్యమును గూర్చి చర్చించబడినవి.

"కథా నాయకుడు" అనగా 218 వచనములో ఉన్న "ప్రధాన పాత్రదారి" ఎవరు? రాజు రాజ్యములో అత్యధిక శక్తిమంతుడు కాబట్టి అతని పరిపాలనా కథలో అతను చిత్రింపబడినట్లు మనం ఎదురు చూడవచ్చును. అయినప్పటికి, 2 రాజులు 1-9 మధ్య యెహోరాము ప్రధాన పాత్ర కాదు గాని ఎలీషా ప్రధాన పాత్ర పోషించాడు! గ్రంథములో[3] తిరిగి లెక్కింపబడిన నాటకములో ప్రధాన పాత్రయైన ఎలీషాకు యెహోరాము శ్రేష్ఠమైన, సహపాత్ర ధారుడు లేక రెండవ పాత్రదారుడు. అనేక సందర్భాలలో యెహోరాము పేరు వ్రాయబడక, "రాజని" లేక "ఇశ్రాయేలు రాజని" మాత్రమే పిలువబడ్డాడు. పంద్రెండు సంవత్సరాలు అతని పరిపాలనలో యెహోరాము పిలువబడ్డాడు. పంద్రెండు సంవత్సరాల అతని పరిపాలనలో యెహోరాము ప్రవక్తయైన ఎలీషా చాయ ద్వారా కప్పబడ్డాడు (2 రాజులు 3:1).[4] ప్రవక్తయొక్క ఆసక్తి, శక్తి కేంద్రీతమైన కథలో రెండవ పాత్రదారుడుగా అతడు కనిపిస్తాడు.

అయినప్పటికి, ప్రస్తుత పాఠాలు నేర్చుకొనుటకు, కథలలో ప్రవక్త రాజు ఇద్దరూ చేరియున్నారు. మనం దేవుని కొరకు జీవించుటకు, సహాయపడునట్లు, యెహోరాము, ఎలీషాల గురించి ఏమి కనుగొనగలమో ఈ కథలో ఆలోచించుదాము.

### కథా వివరము

1, 2 రాజులలో ఆరు కథాంశాలు యెహోరాము, ఎలీషాల గురించిన వైఖరులను తెలుపుతాయి.

**మోయాబీయులతో యుద్ధము (2 రాజులు 3)**

మొదటి కథలో, ఇశ్రాయేలీయులకు ఎదురు తిరిగిన మోయాబు రాజుతో యుద్ధము చేయుటకు ఇశ్రాయేలు రాజైన యెహోరాము, ఎలీషా, యూదా రాజైన యెహోషాపాతు మరియు ఎదోము రాజు బయలుదేరివెళ్లారు. వారు వెళుతూ ఉండగా, వాళ్ళు నీళ్లులేని అరణ్య ప్రదేశమునకు చేరటం జరిగింది (2 రాజులు 3:7–9). యూదా రాజైన యెహోషాపాతు సలహా మేరకు వారు ప్రవక్తయైన ఎలీషా యొక్క సహాయం కొరకు చూశారు. ఇశ్రాయేలు రాజైన యెహోరాముతో ఎలీషా ఇలా ప్రతిస్పందించాడు, "... ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవము తోడు యూదా రాజైన యెహోషాపాతును నేను గౌరవము చేయని యెడల నిన్ను చూచుటకైనను లక్ష్యపెట్టుటకైనను ఒప్పకపోదును" (3:14). ఆ తరువాత ఆయన దేవుడు వాళ్ళకు నీళ్లిచ్చి, మోయాబీయుల మీద విజయాన్ని ఇస్తాడని ప్రకటించాడు (3:17–19). ఎలీషా ప్రవచనం వాస్తవమయ్యింది (3:20–24).

యెహోరామును "చూచుటకైనను," "లక్ష్యపెట్టుటకైనను" ఒప్పకపోదునని ఎలీషా ఎందుకు అతనిని నిందించాడు? అతడు రెండు కారణములు కలిగి ఉన్నాడు: (1) యెహోరాము, అహాబు యెజెబెలుల కుమారుడు, మరియు దేవుడు ఇంతకుముందే అహాబు కుటుంబాన్ని శపించాడు (చూడుము 1 రాజులు 21:17–24). (2) యెహోరాము భయంకరమైన పాప దోషాన్ని కలిగియున్నాడు:

> ఇతడు [యెహోరాము] తన తలిదండ్రులు చేసిన ప్రకారము చేయక, తన తండ్రి నిలిపిన బయలు దేవతా స్తంభమును తీసివేసెను గాని యెహోవా దృష్టికి చెడుతనము చేయుట మానకుండెను. ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక చేయుచునే వచ్చెను (2 రాజులు 3:2, 3).

యెహోరాము తన తలిదండ్రులంత చెడ్డవాడు కాకపోవచ్చును, గాని అతడు దుష్టుడు. "బయలు దేవతా స్తంభమును తీసివేయు" పునరుద్ధరణ కార్యము వైపు ఒక అడుగు ముందుకు వేసినను, దానిని సంపూర్తి చేయలేక పోయాడు. అతడు శపింపబడిన కుటుంబ సభ్యుడు అను వాస్తవముతో పాటు, అతడు చేసిన పాప కార్యములు, ఎలీషా అతనితో ఏ సంబంధం లేకుండ తిరస్కరించేలా చేసాయి.

**నయమాను స్వస్థపరచబడుట (2 రాజులు 5)**

రెండవ రాజులు 5వ అధ్యాయము, "నయమానను" పేరుగల సిరియా సైన్యాధిపతి యొక్క స్వస్థతను గూర్చి వివరిస్తుంది. నయమాను కుష్ఠ రోగియై యుండి, తన ఇంటిలో పని చేస్తున్న చెరపట్టబడిన ఇశ్రాయేలీయుల పనిపిల్ల సలహా ననుసరించి, దేవుని ప్రవక్త ద్వారా స్వస్థత పొందగోరాడు, సిరియా (ఆరాము) రాజు, నయమాను కుష్ఠరోగము స్వస్థపరచుమని యెహోరామును కోరుతూ కానుకలిచ్చి పంపించాడు (5:1–6).[5] సిరియా రాజు కోరిక పట్ల, యెహోరాము వ్యాకులత చెందిన ప్రతిస్పందనను 7వ వచనం వివరిస్తుంది. అతడు తన వస్త్రములు చించుకొని ఇలా చెప్పాడు, "చంపుటకును, బ్రతికించుటకును నేను దేవుడనా? ఒకనికి కలిగిన కుష్ఠరోగమును మాన్పమని నా యొద్దకు ఇతడు పంపుటయేమి? నాతో

కలహమునకు కారణము అతడు ఎట్లు వెదుకుచున్నాడో మీరు ఆలోచించుడనెను.” “ఇశ్రాయేలు రాజు తన వస్త్రమును చింపకొనిన సంగతి దైవజనుడైన ఎలీషాకు వినబడినప్పుడు,” సిరియా రాజు కోరిక ప్రకారము నయమానును నా యొద్దకు రానిమ్మని కబురు పెట్టాడు (5:8).[6]

తరువాత కథ మనందరికి తెలిసినదే, నయమాను ఎలీషా ఇంటికివెళ్లినప్పుడు, యొర్దాను నదిలో ఏడుమార్లు మునగమని చెప్పటం జరిగింది. మొదట ఎలీషా సాధారణ ఆజ్ఞకు తిరస్కరించినప్పటికి, తరువాత విధేయుడై తన కుష్ఠు రోగాన్ని నయం చేసుకొన్నాడు (5:10–27).

నయమాను స్వస్థత కథలో, యెహోరాము చాలా చిన్న పాత్రను కలిగియున్నాడు. కుష్ఠురోగికి సహాయపడుటలో అతని అసమర్థతను దానికి వ్యతిరేకముగా, దేవుని శక్తితో ఎలీషా అతనిని స్వస్థపరచు సామర్థ్యం కలిగి ఉండటం మనం చూడవచ్చును.

**సిరియనుల (అరామియుల) సైన్యమును పట్టుకొనుట (2 రాజులు 6:8–23)**

రెండవ రాజులు తరువాత అధ్యాయములో మనము, ఎలీషా యెహోరాముల మధ్య కొద్దిపాటి సన్నిహిత సంబంధం ఏర్పడినట్లు మనము చూస్తాము. “సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధము చేయకోరునట్లు” గ్రంథం మనకు చెబుతుంది (2 రాజులు 6:8), అయితే, అతనికొక సమస్య ఉంది. అనూహ్యంగా దాడి చేయుటకు లేక ముట్టడి వేయుటకు ప్రయత్నించు ప్రతిసారి, ఇశ్రాయేలీయులకు ఇది ముందుగానే తెలిసి సిరియనుల ఉచ్చునుండి తప్పించుకొంటున్నారు. వారికి ఎలా తెలుస్తుంది? మనమిలా చదువుతాము:

> సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధముచేయవలెనని కోరి తన సేవకులతో ఆలోచనచేసి–ఫలాని స్థలమందు మనదండు పేట ఉంచుదమని చెప్పెను. అయితే, ఆ దైవజనుడు ఇశ్రాయేలురాజునకు వర్తమానము పంపి–ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చటికి సిరియనులు వచ్చి దాగి యున్నారని తెలియజేసెను గనుక ఇశ్రాయేలురాజు దైవజనుడు తనకు తెలిపి హెచ్చరికచేసిన స్థలమునకు పంపి సంగతి తెలిసికొని తనవారిని రక్షించుకొనెను. ఈలాగు మాటిమాటికి జరుగుచు వచ్చినందున … (2 రాజులు 6:8–10).

తన రాజ ప్రసాదములో ఎవరు తన సైన్యము యొక్క కదలికలను శత్రువుకు తెలియజేస్తున్నారో అని సిరియా రాజు కనుగొన ప్రయత్నించినప్పుడు, రాజు మాటలను ఎలీషా అద్భుత రీతిగా ఇశ్రాయేలు రాజునకు సమాచారమందిస్తున్నాడని రాజుకు చెప్పబడింది (2 రాజులు 6:11, 12). తత్ఫలితంగా, సిరియా రాజు ఎలీషాను పట్టుకొనుటకు తన సైన్యమును పంపించాడు. అయితే, దేవుడు వారిని అంధత్వముతో మొత్తాడు. ఎలీషా అప్పుడు అంధత్వముతో ఉన్న సైనికులను షోమ్రోనుకు నడిపించాడు. సిరియా సైనికుల కన్నులు తెరువబడినప్పుడు, వారు ఇశ్రాయేలీయుల చేత చుట్టబడి ఉండటం గమనించారు. ఆ సమయంలో యెహోరాము ఎలీషాను “నా తండ్రీ నేను వారిని కొట్టుదునా? కొట్టుదునా?” అని అడిగాడు (2 రాజులు 6:13–21),[7] ఎలీషా యెహోరాముకు, శత్రువులను చంపుటకు బదులు వారికి ఆహారం పెట్టి, వారి దేశానికి వెళ్లుటకు అనుమతించమని జవాబిచ్చాడు. యెహోరాము అతని సలహాను పాటించాడు (6:22, 23).

ఈ వాక్య భాగం నుండి మనం గ్రహించేదేమంటే, ఎలీషా నుండి యెహోరాము

సందేశాన్ని పొంది, తాను పొందిన సమాచారం ప్రకారం నడుచుకొన్నాడని. ఈ రాజు ఎలీషాను నమ్మకమైన మార్గదర్శిగా, సలహాదారుగా, మరియు ఒకవేళ తనకన్న శ్రేష్ఠుడుగా తలంచి ఉంటాడు.

**సమరయ పట్టబడుట (2 రాజులు 6:24–7:20)**

యరొబాము ఎలీషా ఇద్దరూ కలిసి ఉన్న మరొక సందర్భము సమరయ ముట్టడి. ఈ కథ 2 రాజులు 6, 7 అధ్యాయములలో కనుగొనబడుతుంది. గొప్ప కరువు పట్టణాన్ని బాధించునట్లుగా, సిరియనులు షోమ్రోనును ముట్టడించారు (6:24, 25). కరువు ఎంత భయంకరంగా ఉందంటే, రాజు, ఇద్దరు స్త్రీలు తాము బ్రతుకుతున్నట్లు తమ సొంతపిల్లలను తినుటకు ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కనుగొన్నాడు (6:26–29)! మనమిలా చదువుతాము, "రాజు ఆ స్త్రీ మాటలు విని తమ వస్త్రములను చింపుకొని యింక ప్రాకారము మీద నడిచిపోవుచుండగా జనులు అతనిని తేరి చూచినప్పుడు లోపల అతని ఒంటి మీద గోనెపట్ట కనబడెను" (6:30). గోనెపట్ట మారుమనస్సునకు దుఃఖమునకు ప్రత్యేక ఇశ్రాయేలీయుల పరిస్థితిని బట్టి రాజు పశ్చాత్తాప్తుడై యున్నాడు. తరువాత యెహోరాము చెప్పిన వాక్యము ఎంతగా ఉంటుంది; అతడిలా అన్నాడు, "షాపాతు కుమారుడైన ఎలీషా యొక్క తల యీ దినమున అతని పైన నిలిచియున్న యెడల దేవుడు నాకు గొప్ప అపాయము కలుగజేయును గాక అనెను" (6:31). అతడు ముట్టడికి కారణం ఎలీషా అని నిందించాడు! ఒకవేళ అతడిలా ఆలోచించి ఉంటాడు, దేవునితో అన్యోన్య సంబంధం ఉన్న ఎలీషా, ముట్టడికి కారణమై, తరువాత దానిని తీసివేయలేక పోయి ఉంటాడని ఆలోచించి ఉంటాడు.

యెహోరాము ఎలీషాను చూచుటకు వెళ్లినప్పుడు,[8] అతడు ఎలీషాను చంపలేదు. బదులుగా రాజు, "ఈ కీడు యెహోవా వలననైనది, నేను ఇక ఎందుకు యెహోవా కొరకు కనిపెట్టి యుండవలెననెను?"[9] (6:33). ఈ ముట్టడి ఎత్తివేయబడి ఆహార పదార్థములు సమృద్ధి అవుతాయని ఎలీషా యెహోరాముకు వాగ్దానం చేసాడు (6:32; 7:1).

ఎలీషా ప్రవచనం వాస్తవమయింది. దేవుడు, సిరియనులు వారి మీదికి వస్తున్న గొప్ప సైన్యము యొక్క శబ్దం వినేలా చేసాడు. తత్ఫలితంగా, వారు తెచ్చుకొన్న వస్తువులన్నీ విడచిపెట్టి వారు పారిపోయారు (7:6, 7). సిరియనులు నిజంగా పారిపోయారో లేదో తెలిసికొనుటకు యెహోరాము రథికులను పంపించాడు. వారు తిరిగివచ్చి, దండెత్తి వచ్చినవారు నిజంగానే వారి వస్తువులు, సామానులు విడిచిపెట్టి పారిపోయారని దృఢపరిచారు. సమరయులు ఏమి లేనివారిగా బయలు వెళ్లి బహు సంపదలతో తిరిగి వచ్చారు (7:11–20). ఈ సందర్భానికి సంబంధించిన చిత్రం, ఎలీషాను చంపాలనే యెహోరాము బెదిరింపునకు బదులు అతని శక్తిపై రాజు ఆధారపడేలా చేసింది.

**షూనేమీయురాలి భూమి తిరిగి యిప్పించుట (2 రాజులు 8:1–6)**

మరొక సందర్భములో యెహోరాము, దైవజనుని[10] సేవకుడైన గేహజీతో "ఎలీషా చేసిన గొప్ప కార్యములన్నిటిని నాకు తెలియజెప్పమని ఆజ్ఞనిచ్చి యుండెను" (8:4). గేహజీ ఎలీషా ఒకసారి షూనేమీయురాలి కుమారుడు మరణిస్తే బ్రతికించాడని చెబుతుండగా అదే సమయములో ఆ స్త్రీ రాజు యొక్క సహాయమర్థించుట కొరకు లోనికి వచ్చింది. గొప్ప కరువు

సమయంలో ఆమె దేశము విడిచి వెళ్లిన సందర్భములో ఆమె యొద్ద నుండి తీసుకొనబడిన భూమిని తరిగి ఇప్పించమని ఆమె రాజును వేడుకొనినది (8:1–3). రాజు ఆమె మనవిని అంగీకరించాడు (8:6). ఈ సందర్భములో రాజు, ఎలీషా చేసిన కార్యముల పట్ల అమితమైన కుతూహలం కలిగినవాడుగా చిత్రింపబడ్డాడు మరియు ఎలీషా చేసిన కార్యములను బట్టి ఆ విధవరాలిని ఆదరించుటలో న్యాయము దయాగుణము కనబరచుటకు ఇష్టపడ్డాడు.[11]

**యెహోరాము మరణము (2 రాజులు 9:1–24)**

చివరి ఘటనలో, 2 రాజులు 9వ అధ్యాయములో ఎలీషా, యెహోరాము ఇద్దరూ కనుగొనబడటం మనం చదువుతాము. ఎలీషా "ప్రవక్తల కుమారులలో ఒకని" అహాబు ఇంటి వారిని తుడిచిపెట్టుటకు, యెహూను ఇశ్రాయేలు రాజుగా అభిషేకించమని పంపించటం జరిగింది (9:1–3, 7). యువ ప్రవక్త తన యజమానుని ఆజ్ఞను నెరవేర్చాడు (9:4–10), మరియు యెహూ ఆ దేశంలో బయలు అనుచరులను తుడిచిపెట్టు కార్యాన్ని ప్రారంభించాడు. అతడు మొదట యెజ్రెయేలుకువెళ్లాడు. అక్కడ ఇశ్రాయేలు రాజైన యెహోరాము యుద్ధములో తగిలిన గాయములను మాన్పుకొనుచుండెను; యూదా రాజైన అహజ్యా (యెహోరాము మేనల్లుడు) అతనిని దర్శించియుండెను. యెహూ ఇద్దరు రాజులను చంపాడు. ఎందుకంటే ఇద్దరూ అహాబు వంశము నుండి వచ్చినవారే (9:14–27). యెహోరాము అహాబు కుమారుడవుట వలన – ఏలీషా ఆజ్ఞాపించిన విధముగా అతడు చంపబడెను.

## ఇద్దరు వ్యక్తుల స్వభావము

ఈ కథల నుండి, ఎలీషా, యెహోరాముల యొక్క స్వభావమును గూర్చి మనమెలాంటి ముగింపునకు రావచ్చును?

*ఎలీషా.* ఎలీషా తన ముందటి ప్రవక్తయైన ఏలీయా యొక్క అడుగుజాడలలో నడచిన మాదిరి ప్రవక్త. అతడు పూర్తిగా దేవునికి సమర్పించుకొన్నవాడు, చెడును ఎదుర్కొనుటలో భయం లేనివాడు – ముఖ్యంగా విగ్రహారాధనను – మరియు దేవుని వాక్యం ప్రకటించుటలో ధైర్యం కలవాడు. దేవుని సహాయంతో, అతడు ప్రత్యక్షముగా కనబడు అద్భుతములు చేయగల సామర్థ్యం కలిగియున్నాడు. అతడు తన దేశమును గూర్చి జాగ్రత్త కలిగియున్న దానికంటే, దేవుని చిత్తంపట్ల దేవుని మార్గంపట్ల అధిక జాగ్రత్త కలిగియున్నాడు.

*యెహోరాము.* యెహోరాము స్వభావము అధిక సందేహాస్పదముగా ఉంటుంది. అతని గూర్చిన బహు ప్రాముఖ్యమైన వాస్తవం ఏమిటంటే, "యెహోవా దృష్టికి చెడుతనము చేసెను" అని రాజైన అతని స్వభావమును గూర్చి చెప్పబడినది. కాబట్టి, ఎలాంటి శ్రమయైనా అనుభవించాడు. అంటే, దానికితడు తగినవాడు అయినప్పటికి, ఎలీషా మాట విని అతనిని గౌరవించి, మత పునరుద్ధరణ వైపు "చిన్న అడుగు" వేసినట్లు అతని పక్షముగా చెప్పబడినది. రాజులు మోయాబు అరణ్యములో ఉన్నప్పుడు, అతడు ఎలీషాను దర్శించాడు. సిరియా సైనికుల కదలికలను గూర్చి ప్రవక్త తనతో చెప్పినప్పుడు, అతడు ఎలీషా మాట విన్నాడు. అంధత్వముతో మొత్తబడిన సిరియా సైనికులు సమరయకు వచ్చినప్పుడు, అతడు ఎలీషా మాటకు విధేయత చూపాడు. సిరియనులు సమరయను ముట్టడి చేసినప్పుడు అతడు పశ్చాత్తాపపడ్డాడు. ఆ సమయంలో అతడు ఎలీషాపై కోపపడినను, అతనికి ఏ హాని చేయలేదు.

అతడు ఎలీషా అద్భుత కార్యముల పట్ల అధికాసక్తి కనుబరిచాడు మరియు షూనేమీయ విధవరాలిని ఆదరించుటలో దయగలవాడు, న్యాయవంతుడు అని ఋజువు చేసుకొన్నాడు. కాబట్టి, యెహోరాము చెడు తనము జరిగించినప్పుడు, అతడు పూర్తిగా చెడ్డవాడు కాదు అని మనం ముగింపునకు రావచ్చును. దురదృష్టవశాత్తు, ఎలీషా పట్ల అతనికి ఉన్న ఆసక్తి, అతడు మారుమనస్సు పొంది తన జీవితాన్ని మార్చుకొనేలా చేయలేకపోయింది.

## మన కొరకు పాఠాలు

*ప్రవక్త యొక్క ఉద్యోగము ఏక రాజ్యాధిపత్యముకన్న అధిక గుర్తింపు కలిగినది.* దేవుని దృష్టిలో రాజుగా ఉండటంకన్న ప్రవక్తగా ఉండటం ఎక్కువ ప్రాముఖ్యమైన సంగతని ఈ కథలు మనకు వివరిస్తున్నాయి. దైవభక్తి కలిగిన రాజు, స్వేచ్ఛగా దేవుని చిత్తానికి విధేయత చూపుతాడు (ద్వితీయోపదేశకాండము 17:18–20); అయితే, దేవుని ప్రజల యొక్క కొద్ది మంది రాజులు తప్ప, ఉత్తరదేశపు రాజులతో ఎవరూ ఆ పని చేయలేదు. అలా చేసినట్లయితే, రాజులకు ప్రవక్తలకు మధ్య విబేధాలు ఉండేవి కాదు, ఇశ్రాయేలీయుల రాజులు దేవుని వాక్యమును ప్రకటించు ప్రవక్తలకు విధేయత చూపాలని ఆజ్ఞాపింపబడేవారు కాదు (ద్వితీయోపదేశకాండము 18:15). రాజు దేవునికి దూరముగా నడిపిస్తున్నప్పుడు, దీనికి భిన్నంగా ప్రవక్త దేవుని వాక్యానికి విధేయత చూపే వైపునకు నడిపిస్తున్నప్పుడు, ఏ నాయకుని గౌరవించి అనుసరించాలి? గౌరవించి, సన్మానించి, విధేయత చూపవలసిన వ్యక్తి ప్రవక్తని గ్రంథం నిస్సందేహంగా సూచిస్తుంది! దేవుని ప్రజలు మొదట దేవునికి విధేయత చూపబద్ధులైయున్నారు. ఆ దేశములో, ఇశ్రాయేలీయులు ఇంకా దైవరాజరికానికి వ్యతిరేకత చూపిస్తూనే యున్నారు. చదువరుల యొక్క స్వామి భక్తి మొదట దేవునిపై ఉండాలి. రాజుపై కాదు అని ఈ రూపింపబడిన వృత్తాంతాలు బోధిస్తున్నాయి. మనకు కూడ అదే పాఠం వర్తిస్తుంది; మన బాధ్యత మొదట దేవుని పట్ల ఉండాలి. “మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను” అని పేతురు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 5:29).

*విశ్వాసము క్రియా రూపమునకు మార్చబడాలి.* దానికి సంబంధించి మనం నేర్చుకొనవలసిన రెండవ సత్యం విధేయత యొక్క ప్రాముఖ్యత. ఎలీషాతో యెహోరాము సంబంధ విషయములో, ఎలీషాను ఒక ప్రవక్తగా, అద్భుతాలు చేసేవాడిగా అంతగా గౌరవించే యెహోరాము, విగ్రహారాధనకు ఎందుకు కొనసాగించాడా అని మనం ఆశ్చర్య పోవచ్చును. అతడు ప్రవక్త మాట ఎందుకు వినలేదు, మోషే ధర్మశాస్త్రమునకు ఎందుకు లోబడలేదు, మరియు దేవునికి ఎందుకు విధేయత చూపలేదు? యెహోరాము ఎలీషా వలన ఆశ్చర్య చకితుడు, మరియు భయ కంపితుడు అయినట్లు కనిపిస్తుంది, కాబట్టి ఇక అది అంతే. అతని ఆశ్చర్యం, మారుమనస్సు పొంది తన జీవితాన్ని మార్చుకొను ఫలితాన్ని ఇవ్వలేక పోయింది. మరో విధంగా, అతడు ఎలీషా ప్రాతినిధ్యాన్ని నమ్మాడు, కాని అతని జీవితం మార్పును ప్రతిబింబించలేదు.

ఆ విధంగా, యెహోరాము యేసు రోజులలోని అనేక మంది ప్రజలను గుర్తుకు తెస్తున్నాడు. కొందరు యేసును అద్భుత కార్యములు చేయువాడుగా గుర్తించారు, కాని

వారు ఆయన శిష్యులగుటకు, ఆయనను ఒప్పుకొనుటకు తగినంత విశ్వాసము కలిగిలేరు (యోహాను 12:42, 43). వారు "రొట్టెలు చేపల" కొరకు ఆయనను వెంబడించారు కాని, ఆయనకు తమ్మును తాము అప్పగించుకొనుటకు ఇష్టపడలేదు (యోహాను 6). కొంతమంది హేరోదులాగా కుతూహలాన్ని కనుబరిచారు (లూకా 23:8–12). అయినా వారి కుతూహలం వారిని విశ్వాసానికి నడిపించలేదు.

ఈనాడు కూడ ప్రజలు యేసు సందేశమునకు తరచుగా అదే ప్రతిస్పందనను కనుబరుస్తూ ఉంటారు. వారాయనను ఒక మంచి వ్యక్తిగా చూస్తారు, ఆయన అద్భుతాలు చేసాడని కూడ గుర్తిస్తారు, అయినా ఆయనను అనుసరించే వారుగా ఉండుటలో తప్పిపోతారు. యెహోరాము కాలములో క్రియా రూపము దాల్చని విశ్వాసము – మారు మనస్సునకు నడిపించని విశ్వాసము – నిరుపయోగమైనది. ఈనాడు మనకు కూడ అదే సత్యం వర్తిస్తుంది. నీ విశ్వాసము నీ జీవితము మార్చుకొనుటకు నడిపించక పోయినట్లయితే, ప్రభువువైపునకు త్రిప్పకపోయినట్లయితే, అప్పుడది ఉపయోగము లేని విశ్వాసము (చూడు యాకోబు 2:14–26).

యెహోరాము జీవితము నుండి చివరి సత్యం ఒకటి చూపించాల్సిన అవసరం ఉంది: *ఇతరులు మనలను "ఆవరించినప్పుడు" మనం కోపపడకూడదు.* మోషే చేతులు ఎత్తిపట్టుకొనినప్పుడు అహరోను, హూరులు ఒక ప్రాముఖ్యమైన కార్యాన్ని నిర్వర్తించారు (నిర్గమకాండము 17:12). ఇతరులను యేసు నొద్దకు తీసుకువచ్చినా, అంతగా గుర్తింపు లేని అపొస్తలుడైన పేతురు సహోదరుడైన ఆంద్రేయలా ఉండటంలో ఏ మాత్రం తప్పు లేదు. గుర్తింపు పొందిన అపొస్తలుడైన పౌలులాంటి సహోదరులకు సహాయపడుటకు సంఘమునకు బర్నబా, సీలా, మార్కు మరియు తిమోతి లాంటి సభ్యులు అవసరమై ఉంది. యేసు పాదములకు అత్తరు పూసిన మరియ లాంటి వారి ద్వారా ప్రముఖపాత్రలు నింపబడాలి (యోహాను 12:1–8).

క్రీస్తు అనుచరులు శ్రేష్ఠత్వము లేక ఔన్నత్యము కొరకెప్పుడు చూడకూడదు; యేసు నిజ శిష్యులు సేవకులుగా ఉండుటకు చూస్తారు కాని, ప్రసిద్ధులుగా ఉండుటకో, ఇతర శిష్యులై యజమానులుగా ఉండుటకో చూడరు (మార్కు 9:33–35). యెహోరామును మనం ఆదర్శ వ్యక్తిగా గుర్తించుటకో లేక తిరస్కరించుటకో, అతనికి ఔన్నత్యం లేకపోవటం ఒక కారణం కాదు. యెహోరాములో మనం చూచే లక్షణం, అతని ఊగిసలాడు స్వభావమును, అతని హృదయ పూర్వకము కాని విశ్వాసాన్ని, మరియు ప్రవక్త ద్వారా బయలుపడుచున్న దేవుని వాక్య సత్యమును గుర్తించుటకు ప్రయత్నిస్తూ, విగ్రహారాధనలో కొనసాగుచున్న అతని వైఖరిని మనం తప్పించుకోవాలి. మనము, దేవుని ప్రవక్తయైన ఎలీషా యొక్క భక్తిని ధైర్యాన్ని అనుకరించాలి! నేడు ప్రపంచమునకు, సంఘమునకు అనేక మంది ఎలీషాలు, కొద్దిమంది యెహోరాములు అవసరమై ఉంది!

---

సూచనలు

[1]మరొక యెహోరాము యూదా రాజు. వాస్తవానికి ఒకే పేరుతో ఉన్న ఇద్దరు రాజులు రెండు రాజ్యాలను ఒకేసరి పరిపాలించారు (2 రాజులు 1:17 చూడు). యెహోరాము ఇశ్రాయేలు 9వ రాజైయుండి క్రీ.పూ. సుమారు 852 నుండి 841 వరకు పరిపాలించాడు. [2] "యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు" యెహోరాము

రాజయ్యాడని 2 రాజులు 1:17 చెబుతుండగా, 3:1 "యెహోరాము యూదా రాజైన యెహోషాపాతు ఏలుబడిలో" రాజాయెను అని చెబుతుంది. యెహోషాపాతు అతని కుమారుడు యూదా సింహాసనాన్ని పంచుకొని కలిసి పరిపాలించినప్పుడు, ఒక సమయానికి సంబంధించిన కాలములో వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది. (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 173.) [3]అహాబు మరియు ప్రవక్తయైన ఏలీయాకు సంబంధించి అదే సూచన చేయవచ్చును. అహాబు పరిపాలనా కాలములో ఏలీయాను గురించి ఎంతో వ్రాయబడినది. అయినప్పటికి, 2 రాజులు 1–9 అధ్యాయాలలో యెహోరాముకు సంబంధించి ఇవ్వబడిన సమాచారం కంటే, అహాబును గురించి కొద్ది అధ్యాయాలలో ఎక్కువ సమాచారం ఇవ్వబడినది. [4]ఈ వాస్తవాన్ని గూర్చి చదువరి ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. 1, 2 రాజులలో (దేవుడు గాక ఇతర) నాయకులు ఎవరైనా ఉన్నట్లయితే వారు ప్రవక్తలే కాని రాజులు కాదు. [5]నయమాను కాని సిరియా రాజుగాని ఇశ్రాయేలీయుల పనిపిల్ల సలహాను అపార్థం చేసుకొన్నట్లు లేదు. ఆమె నా యజమానుని కుష్ఠురోగమును సమరయలోని ప్రవక్త స్వస్థపరుస్తాడని చెప్పింది (2 రాజులు 5:3). ప్రవక్త యొద్దకు వెళ్లుటకు బదులు, నయమాను మొదట రాజునొద్దకువెళ్లాడు. [6]రాజాస్థానములో ఏం జరుగుతుందో తెలుసుకొనుటకు ఎలీషాకు ఏదో ఒక సాధనమున్నట్లు స్పష్టమవుతంది. [7]ఈ వాక్య భాగం "నాయనా" అనేది గౌరవ మర్యాదలను సూచించు ఉచ్చరణ. ఈ సందర్భములో ఏమి చేయాలో చెప్పే అధికారం ఎలీషాకు ఉన్నట్లు యెహోరాము గుర్తించాడు. [8]గ్రంథం మొదట యెహోరాము ఎలీషా యొద్దకు దూతలను పంపినట్లు సూచిస్తుంది (ఒకవేళ అతనిని శిరచ్ఛేదము చేయుటకు 6:31), తరువాత రాజు దూతలను అనుసరించినట్లు చెప్పబడినది (6:32). ఒక ఆధారం ఆ సంఘటనలను ఈ విధంగా వివరించింది: "ఉగ్రుడై జరిగిన సమస్తమును గూర్చి ఎలీషాను నిందిస్తూ, అతడు ఎలీషాను పట్టుకొని శిరచ్ఛేదనము చేయుటకు దూతను పంపించాడు (6:31). అయితే అతడు మామూలు స్థితికి వచ్చినప్పుడి, దూతను ఆపాలని నిరీక్షణతో అతని వెనుక పరుగెత్తి ఉండవచ్చును" (Patterson and Austel, 196). [9]"నేనిక ఎందుకు యెహోవా కొరకు కనిపెట్టియుండవలెను?" అను పదము స్పష్టముగా లేదు. అది "ఏదైనా సహాయాన్నైనా అనుమానించుటను" తెలియజేస్తుంది (John William Wevers, "The Second Book of the Kings," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Lymon [Nashville: Abingdon Press, 1971], 199) లేక "అతని మనస్సులో నిరాశ చెందిన మనిషి యొక్క మాటలు, అయినప్పటికి, ఇంకా మిణుకు మిణుకు మనే విశ్వాసపు అగ్ని కణం ఆత్మలో ఉంది" (C. F. Keil and F. Delitzsch, *The Books of the Kings,* trans. James Martin, Biblical Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.], 330). "దేవుడు ఈ ఉపద్రవాన్ని మన మీదకు పంపించాడు, ఎంతకాలం అది మన యొద్ద నుండి తీసివేయబడదు?" అని యెహోరాము ఒక వేళ అసహనం వ్యక్తపరచి ఉండవచ్చును. [10]2 రాజులు 5:27లో గేహజీ తన దురాశకు శిక్షింపబడి, కుష్ఠు రోగముతో పడియున్నప్పుడు, తరువాత కాలంలో యెహోరాము అతనితో ఎలా మాట్లాడుతున్నాడు? ఈ ప్రశ్నకు వ్యాఖ్యానకర్తలు అనేక సమాధానాలు ఇచ్చారు. ఒక సాధ్యత ఏమంటే, గేహజీకి వచ్చిన కుష్ఠము శాశ్వతముగా బాధించేది కాదు, కాని శారీరిక రోగము (నేడు కుష్ఠురోగ నిర్ధారణ చేసినట్లుకాదు) దాని నుండి గేహజీ స్వస్థత పొందాడు. పాత నిబంధన కాలంలో ఏ రకమైన చర్మమునకు సంబంధించిన రోగాన్నైనా "కుష్ఠురోగమని" పిలిచేవారు. (Patterson and Austel, 200.) మరొక సాధ్యత ఏమంటే, 2 రాజులు 8:1–6లో జరిగిన సంఘటన గేహజీ కుష్ఠముతో మొత్తబడక మునుపు జరిగి ఉండవచ్చును.

[11]బైబిలు గ్రంథము ఆమె విధవరాలని చెప్పలేదు. ఆమె ఒక్కతే రావటం, ఆమె భర్తను గూర్చి చెప్పబడక పోవటం (అతను అంతకు ముందే వృద్ధుడుగా చెప్పబడినాడు; 2 రాజులు 4:9–37), ఆమె తన భూమిని తిరిగి పొందుటకు రాక మునుపే అతడు మరణించి ఉంటాడని అనుకొనడమైనది.